



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com

ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 655 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర బుధవారం 04 ఫిబ్రవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం





## పొగాకు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించేందుకు కేంద్రం చర్యలు

**- రాజమండ్రి NIRCA ద్వారా పొగాకు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం**

**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక పూర్వక సమాధానం**



కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని గణనీయంగా తగ్గించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా పొగాకు సాగు చేస్తున్న రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి రామనాథ్ ఠాకూర్ వెల్లడించారు. ఈ మేరకు కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు మరో తొమ్మిది రాష్ట్రాల్లో పొగాకు పంట సాగువుతుందని, దేశవ్యాప్తంగా పొగాకు వాడకాన్ని తగ్గించేందుకు రాష్ట్రాల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, పొగాకు నాణ్యత, ఉత్పాదకత పెంపు, పొగాకులో హానికర పదార్థాల తొలగింపు ద్వారా ఎగుమతులను ప్రోత్సహించేందుకు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో గల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ (చీ×=జూ) ద్వారా రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద పంటల వైవిధ్యీకరణ కార్యక్రమం ద్వారా పోగాకు రైతులుకు ప్రత్యామ్నాయ పంటలవైపు ప్రోత్సహించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, సామర్థ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానాల కోసం కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేసి వినియోగిస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు






# పరాయి మనిషిలా చూస్తుంది నా పల్లె..

ఆ పల్లెదారి వెంట
నా పాదాలు నడుస్తుంటే..
చెట్టు రెమ్మలు ఊపుతూ
పువ్వులు రెక్కలల్లాడిస్తూ పలకరించాయి.

నా పొలం కంటికి ఇంపుగా
కన్నబిడ్డలా నన్ను చూస్తోంది..
చిట్టి అడుగులను గుర్తుచేసుకొని
గుండె నిండా మట్టి ముద్రలు అద్దుకుంది.

మెల్లమెల్లగా సాగుతున్న నా నడకలో
ఊహలన్నీ బాల్యానికి పరుగులు తీశాయి..
నా నడకలో చిలిపి తనం తోడై
బాల్యపు జ్ఞాపకం వీధుల్లో చిందులు వేసింది.

చెట్టుకొమ్మ చెయ్యి ఇచ్చింది
తనపై ఎక్కి నింగిని చూడమని..
దోసిలి నిండా పండ్లను పంచి
చొక్కా జేబు నిండా గుర్తులు నింపింది..

చెరువుగట్టు చెంతకు చేరగానే
నీటి కమలాలు కళ్ళు విప్పాయి..
బురద అంటిన నా చేయి భవిష్యత్తును చూసి
తనలో తాను నవ్వుకుంటూ ఆశీర్వదించాయి.

చేదుడు బావి తాడు క్షీణించి
ముసలవ్వలా ముడుచుకుపోయింది..
చేతులే తన నరాలను తెంచివేశాయేమో అన్నట్లు
దీనంగా చూస్తూ నాతో ఏవో మాటలు చెప్పింది.

వీధి అరుగు, చెట్టు కలతప్పాయి
చెట్టుపై పక్షుల గోల లేదు..
చెట్టు కింద మనుషుల సందడి అసలే లేదు
ముసలాయన మూలుగులు తప్ప!

ఏదో మనసులో తియ్యని బాధ
గత జ్ఞాపకాల ఊటలై ఊరిస్తోంది..
ఊరిలో నన్ను ఎరిగినవారు తక్కువ
నా పల్లెకు నేనే పరాయివాడినైపోయాను..



– కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235

# నెయ్యి కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- విశ్వ హైందవ పరిషత్ వెంకటేశ్వరరావు డిమాండ్**



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడిన వ్యవహారంలో సీబీఐ తన సిట్ విచారణను పూర్తి చేసింది. సుమారు 15 నెలల పాటు 12 రాష్ట్రాల్లో దర్యాప్తు జరిపి నెల్లూరులోని ఏసీబీ కోర్టులో తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 'భోలే బాబా ఆర్గానిక్ డెయిరీ' అనే సంస్థ 2019 నుంచి 2024 మధ్య కాలంలో తిరుమలకు సుమారు రూ.68 లక్షల కిలోల నకిలీ నెయ్యిని సరఫరా చేసింది. దీని విలువ సుమారు రూ.250 కోట్ల రూపాయలుగా తేలింది. షాకింగ్ విషయం ఏమిటంటే ఈ డెయిరీ అసలు ఒక్క లీటరు పాలు కూడా సేకరించకుండానే నెయ్యిని తయారు చేసినట్లు సీబీఐ గుర్తించింది. తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసి సొమ్ము చేసుకున్న వారిని కఠినంగా శిక్షించాలని విశ్వ హైందవ పరిషత్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

# స్వర్ణం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి



మార్కాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ స్వర్ణం భారత్ సమాజ్ కళ్యాణ్ సంస్థ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని డాక్టర్ మహబూబ్ వలికి పంపించారు. ఇంతకు ముందే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా మరియు
యోగ్దానం సహరాసమితి ఆఫ్ ఇండియా,
కరప్షన్ ఫ్రీ ఇండియా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్
ఈ మూడు సంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నాననీ మరియు స్వర్ణంభారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తర్వాత ఇది తన నాల్గవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు డాక్టర్ షేక్ మహబూబ్ వలి కొనసాగనున్నారు. ఈ పదవి సామాజిక సేవలో ఉత్తమ సేవలు అందిస్తున్న సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలికి ఈ బాధ్యతలు అప్పగించారు.

# బాధ్యతలు, బంధాల నుండి కొద్ది సేపు విరామం

**- హితుల కలయికతో పులకించిన స్నేహ బంధం -33ఏళ్ల అపూర్వ కలయిక**

కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : ఒకప్పుడు విద్యార్థులుగా కలసి చదువుకున్న స్నేహితులు, స్నేహితురాళ్ళు 33ఏళ్ల తర్వాత కాకినాడ ఇండస్ట్రియల్ ఫంక్షన్ హాలులో కలుసుకున్నారు. చాలా ఎక్కువ విరామం తర్వాత కలుసుకోవడంతో తొందరగా గుర్తుపట్టలేకున్నారు. అందరూ కాలేజీలో వారు గడిపిన రోజులు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఒకరికొకరు పరిచయం చేసుకుని వారి వారి కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకోవడం జరిగింది. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు, కొంతమంది ప్రైవేట్ ఉద్యోగాలు, కొంతమంది వ్యాపారాలు, కొంతమంది మహిళలు వంటింటికే పరిమితం అవ్వడం ఇలా ఎన్నో విషయాలు స్నేహితులతో పంచుకున్నారు. అనంతరం వారి గురువులను సత్కరించుకున్నారు. గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. గురువులు, సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ వద్ద విద్య అభ్యసించిన



విద్యార్థులు ఉన్నత శిఖరాల్లో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. చదువుకున్న రోజులు గుర్తు చేసుకుని ప్రతి సంవత్సరం ఇలానే కలుసుకుని సంతోషాలు పంచుకుందాం అని చెప్పుకున్నారు. తొలుత మృతిచెందిన తమ తోటి స్నేహితుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు ఎవరికి వారు వడ్డించుకొని ఆరగించారు. చివరిలో జోకులు, డైలాగులు, డాన్స్ లతో సరదాగా గడిపారు. వారు తీయించుకున్న ఫోటోలను తీసుకున్నారు. కార్యక్రమం




ఆద్యంతం ఫిల్మ్ ఇండస్ట్రీ చైర్మన్, కళాశాల పూర్వ చైర్మన్ పులిపాటి భరత్ భూషణ్ ప్రత్యేక ఆకర్షణ నిలిచారు. ఈ కార్యక్రమంలో పైండా ఆండాలమ్మా ట్రస్ట్ చైర్మన్ ప్రసాద్, ప్రిసిపాల్ హనుమంతరావు, రిటైర్డ్ లెక్చరర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా వారు తీసుకున్న గ్రూప్ ఫోటోలను ఇళ్లకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం గోపాల కృష్ణ పర్యవేక్షించగా, లంకా జార్జి, దాకే సింహాచలం, ధర్మారావు తదితరులు సహకరించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి

**- పేద,మధ్య తరగతి వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్**

**- ఎమ్మెల్యే బండారు కృషితో నియోజవర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ అధికంగా వస్తుంది**

**- తెదేపా యువనాయకులు బండారు సంజీవ్**



కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల పక్షపాతి అని, అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని యువనాయకులు బండారు సంజీవ్ వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) యువనాయకుడు బండారు సంజీవ్ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులందరికీ సీఎం సహాయ నిధి అందేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 14 మందికి రూ.6,33,032ల విలువైన చెక్కులు, రావులపాలెం మండలానికి చెందిన 19మందికి రూ.7,48,365ల విలువైన చెక్కులు, కొత్తపేటకు చెందిన 11 మందికి రూ.5,79,508ల విలువైన చెక్కులు, ఆలమూరుకు చెందిన 13మందికి రూ.10,37,024ల విలువైన చెక్కులు అందించారు. ఇందులో రీయింబర్స్మెంట్ చెక్కులు 55, ఎల్వోసీలు 2 కాగా మొత్తం 57మందికి, రూ.29,97,929లు విలువైన చెక్కులు అందజేశారు.

# కొండవీడు ఉత్సవాల నిర్వహణపై జాతీయస్థాయిలో చర్చ జరగాలి : ప్రత్తిపాటి

**- 5న పట్టణంలో నిర్వహించే ఉత్సవాల కర్టెన్ రైజర్ ప్రత్యేక 2.కె రన్ భారీస్థాయిలో విజయవంతం కావాలి.**

**- ఆర్డీవో, ఇతర అధికారులతో కొండవీడు ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి.**



చిలకలూరిపేట
7, 8 తేదీల్లో భారీ ఎత్తున నిర్వహించనున్న కొండవీడు ఉత్సవాల నిర్వహణపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని, ప్రజలు.. ముఖ్యంగా పర్యాటకులు తమ జీవితానికి సరిపడా సరికొత్త అనుభూతులతో ఉత్సవాలను ఆస్వాదించాలని, అందుకు తగిన ఏర్పాట్లలో ఎక్కడా చిన్నలోపం తలెత్తడానికి వీల్లేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన తన నివాసంలో స్థానిక ఆర్డీవో ఇతర అధికారులు, వివిధ శాఖల ప్రధానాధికారులతో కొండవీడు ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చేవారు కొండవీడు మార్గంలో కాలుమోపింది మొదలు.. తిరిగి వెళ్లేవరకు తమ మనసు నిండా ప్రభుత్వం నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల ఆనందాన్నే నింపుకోవాలని, అందుకు తగినట్టుగా అన్నిశాఖల యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఉత్సవాలకు అతిథులుగా వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రధాన నాయకుల పర్యటన, కార్యక్రమాల్లో ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. ఆర్టీసి అధికారులు పర్యాటకుల్ని కొండపైకి తరలించి, కిందకు తీసుకురావడంలో ప్రణాళికాబద్ధంగా నిబద్ధతతో పనిచేయాలన్నారు. పర్యాటకులకు అవసరమైన తాగునీరు, ఆహారం, ఇతరత్రా ఏర్పాట్లలో యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, కూటమినాయకులతో కలిసి కొండవీడు ఫెస్ట్ -2026 గోడ పత్రికలు, ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, ఎమ్మార్వోలు విజయ శ్రీ, మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పర్యాటకశాఖ అధికారి నాయుడమ్మ, ఆర్టీసీ ఆర్ఎం అజిత్ కుమారి, నాయకులు నాగండ్ల రాంబాబు, కొత్తూరి ప్రదీప్, తుబాటి శ్రీహరి, వినాయక ట్రస్టు సభ్యులు మణి, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి ఓటేద్దాం.. అభివృద్ధికి బాటేద్దాం

దేవరకొండ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : దేవరకొండ పట్టణంలోని 15వ వార్డు జమామజీద్ కాలనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అజ్మతుల్లా బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుకున్న సందర్భంగా ఆయనకు దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురం పాదగయ క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

**- అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్**





పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు పిఠాపురం పాదగయ క్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం నుంచి చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్, పాడా, మున్సిపాలిటీ, రోడ్డు భవనాలు, దేవాలయ, ధర్మదాయ, రెవిన్యూ, మత్స్య, వైద్య ఆరోగ్యం, ఆర్డబ్ల్యూఎస్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రదేశాలను పరిశీలించారు. శివరాత్రి సందర్భంగా పిఠాపురం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు స్నానాల ఘట్టం, దర్శన మార్గాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజన ఏర్పాట్లు, బందోబస్తు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు, సాధారణ ప్రజలు, విఐపిల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాఖ వారిగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల13 నుంచి 18 వరకు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పిఠాపురం పాదగయ క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఏఎస్పీ మానీష్ పాటిల్ దేవరాజ్, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగన్మోహన్ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ జీ.కాంతు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.డీ.మతీన్, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు, పిఠాపురం తహసీల్దార్, ఎంపీడీవో, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పోలీస్ శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వానపల్లి బిళ్ళకుర్రు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సమావేశాలు

**- గ్రామ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి**

కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు కొత్తపేట మండలంలోని వానపల్లి మరియు బిళ్ళకుర్రు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సమావేశాలు నిర్వహించారు. వానపల్లి గ్రామంలో నూకల వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలోని సమస్యలను సమగ్రంగా గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. అదే విధంగా బిళ్ళకుర్రు గ్రామంలో వాకాడ చిన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కూడా గ్రామ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని, ప్రజలతో నిరంతరం అనుసంధానమై ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ రెండు సమావేశాల్లో సర్పంచ్ పల్లి భీమారావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, జిల్లా టీడీపీ మీడియా కన్వీనర్లు రెడ్డి శ్రీను, మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి కడలి బీమా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామస్థాయి సమస్యలపై దృష్టి సారిస్తూ ప్రజలకు మరింత చేరువగా ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమావేశాల్లో నాయకులు పిలుపునిచ్చారు

# సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

నందిగామ, సింహగర్జన ప్రతినిధి , ఫిబ్రవరి 03 : ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె నోటీసు గోళ్ళమూడి, అనసాగరం, లింగాలపాడు, డివిఆర్ కాలనీ, పి హెచ్ యు పి హెచ్ డాక్టర్లకి సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.గోపాల్ మాట్లాడుతూ లేబర్ కోడ్ రద్దు చేయాలి, కార్మిక చట్టాలను పటిష్ట పరచాలి అని, అలాగే కనీస వేతనం ఇవ్వాలని స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమయినా సౌకర్యాలు కల్పించాలని ఆశ వర్కర్లు నియామకాలు ప్రభుత్వమే చేపట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆశ వర్కర్లకి రూ.10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి ఏఎన్ఎం, జిఎన్ఎం, శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టులు భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియర్ నాయకులు నాగమణి, సునీత, కవిత, ఆదిలక్ష్మి, సుజాత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.






గౌరవాధ్యక్షుడు డా. రంగిశెట్టి రమేష్ ( గంగా శ్రీ)



గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డా. ఆళ్ళ నాగేశ్వరరావు (కమల శ్రీ)

# తెలుగు సాహితీ ప్రతిభ పురస్కారాల కొరకు కవితా సంపుటాలకు ఆహ్వానం

తెనాలి, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : విశ్వ సాహితీ కళావేదిక మరియు వేమన కవితామయం వారి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు సాహితీ ప్రతిభా పురస్కారముల ప్రదానం కొరకు 2024-2025 సంవత్సరములలో ప్రచురించబడిన కవితా సంపుటాలను రెండింటిని డోర్. నెం.13-2-12/ూ, మహారాణి పేట, రామజోగి పేట, విశాఖపట్నం - 530001 అన్న చిరునామాకు ఈ నెలాఖరులోగా పంపాలని, విజేతలకు ప్రథమ, ద్వితీయ నగదు పురస్కారాలను అందచేస్తున్నట్లు పోటీల నిర్వాహకులు తెలిపినట్లు విశ్వ సాహితీ కళావేదిక జాతీయ అధ్యక్షుడు డా. రంగిశెట్టి రమేష్ (గంగా శ్రీ) మరియు గుంటూరు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి డా. ఆళ్ళ నాగేశ్వరరావు (కమల శ్రీ)లు ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లాలోని సాహితీ మిత్రులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోగలరన్న ఆశాభావాన్ని మంగళవారం వ్యక్త పర్చారు.



# రోడ్డు గుంతలు పూర్చండి సార్

నందిగామ, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : రామన్నపేట రోడ్డులోని డూలర్స్ దగ్గర రోడ్డు
గుంతలు పడి అందులోకి నీరు చేరటంతో రోడ్డు మీద వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందిగా మారింది. అక్కడే హాస్పిటల్ కూడా ఉండటంతో ప్రజలకు, స్కూల్ కి వెళ్లే పిల్లలకు, వాళ్ళను తీసుకెళ్లే తల్లిదండ్రులకు కష్టంగా ఉంది. ఏదయినా వాహనం వస్తే ఆ మురికి చింది అటుగా వెళ్లే వాళ్ళ మీద పడుతున్నాయి అని అక్కడ వాళ్ళు ఆవేదన వ్యకం చేస్తున్నారు. వారం రోజుల నుండి ఈ దుస్థితి ఏర్పడినా... సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే ఈ రోడ్డును బాగుచేయాలనీ అక్కడ ప్రజలు కోరుతున్నారు.



# కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.15,78,892

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం (పాదగయ) వారి హుండీ లెక్కింపు కార్యక్రమం డి.ఇ.ఓ కనపర్తి నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, సమీప కార్యనిర్వహణాధికారులు అశ్విని, ధనలక్ష్మి పర్యవేక్షణలో ఆలయ సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఏసీ & ఈవో మాట్లాడుతూ ది.10.12.2025 నుండి ది.03.02.2026 వరకు 55 రోజులకుగాను ఆలయ హుండీల ద్వారా రూ.14,88,774లు మరియు అన్నదానం హుండీ ద్వారా రూ.90,118లు వెరసి రూ. రూ.15,78,892లు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్త బృందం, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, అర్చకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.






# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్, సింహగర్జన ప్రతినిధి, ఫిబ్రవరి 03 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందికి మంజూరైన సుమారు మూడు లక్షల విలువైన చెక్కులను అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న సయ్యద్ సమ, మేరీ, గణేష్ గౌడ్, ఓం ప్రకాష్, వీరభద్ర రావు గార్లకు మంజూరైన చెక్కులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది నిరుపేదలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు. నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



